క్లుప్తంగా

రహదారుల సమస్యలపై పోరాటం

వెంకటాపురం(కె): మండలంలోని ఆర్అండ్‌బీ రోడ్ల సమస్యలపై ఈనెల 30 నుంచి అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అఖిల పక్ష నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో అఖిల పక్ష పార్టీల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ.. మండలంలోని సమస్యలపై దశల వారి ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, డర్రా దామోదర్, కట్ల నర్సింహచారి, కుమ్మరి శ్రీను, చిట్టెం ఆదినారాయణ, ముదుంబ శ్రీనివాస్, సయ్యద్ హుస్సేన్, గార్లపాటి రవి తదితరులు ఉన్నారు.

నియామకం

ఎస్ఎస్‌తాడ్వాయి: బీజేపీ ఐటీసెల్ జిల్లా కన్వీనర్‌గా తాడ్వాయికి చెందిన డ్యాగాల సలేందర్‌ను నియమించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బలరాం చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సలేందర్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో కన్వీనర్‌గా బాధ్యతలను అప్పగించారని తెలిపారు. ఈ మేరకు పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

డ్రాఫ్ట్ ఓటరు లిస్టు ప్రదర్శన

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు జాబితా ప్రదర్శించినట్లు ఎంపీఓ జాలపు శ్రీధర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల కార్యాలయ వద్ద నోటీస్ బోర్డుపై డ్రాఫ్ట్ ఓటర్ల లిస్టును ప్రదర్శించినట్లు తెలిపారు. ఓటరు లిస్టులో అభ్యంతరాలను ఈనెల 30 వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలపై దరఖాస్తు పూర్వకంగా అందజేయాలన్నారు.

రేపు ఓటరు లిస్టు అభ్యంతరాలపై సమావేశం

వాజేడు: గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల–2025 సంవత్సరం ఓటరు జాబితా అభ్యంతరాలపై ఈ నెల 30న మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు తప్పనిసరిగా ఉదయం 11 గంటలకు హాజరు కావాలని తెలిపారు. మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే ఓటరు లిస్టు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రదర్శించినట్లు వెల్లడించారు.

చదువుపై దృష్టి సారించాలి

వాజేడు: విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని ఎస్సై జక్కుల సతీశ్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపన్యాసకురాలు ఆదిలక్ష్మి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మల్లయ్య, రాజ్యలక్ష్మి, కాఫెడే స్వచ్ఛంద సంస్థ వాజేడు, వెంకటాపురం(కె) కోఆర్డినేటర్లు కామేశ్, హనుమంత్, ప్రసాద్, భాస్కర్, స్వరూప, రమాదేవి ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం(కె): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి భాస్కర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని టేకులబోరు, నూగూరు గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను అందజేశారు. అనంతరం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

మంగపేట: మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కర్రి బాలయ్య కుమారుడు పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి గురువారం రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ అధ్యక్షుడు సమ్మయ్య, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్, సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ నాగేంద్రబాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చౌళం వెంకటేశర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలయ్య పాల్గొన్నారు.

రాజుపేటలో..

మంగపేట: మండలంలోని రాజుపేటకు చెందిన హమాలీ కార్మికుడు పుల్లయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి శ్రీ రామకృష్ణ సేవాట్రస్టు చైర్మన్ నాగరమేశ్ అందించిన రూ.5,000 ఆర్థిక సాయాన్ని గురువారం ట్రస్టు సభ్యురాలు ధనలక్ష్మి అందజేశారు. కర్రి శ్రీను, జయరాజు, రాంమ్మోహన్, చందు, సత్యం, వెంకటేశ్వర్లు, సాయి, వెంకన్న, రాములు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణపయ్య

ఏటూరునాగారం: ఊరేగింపుగా వస్తున్న గణపతి కమిటీ సభ్యులు



మంగపేట: ఊరేగింపుగా గణపతిని తీసుకొస్తున్న భక్తులు



ఏటూరునాగారం: బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



ఏటూరునాగారం: సాయిబాబా ఆలయంలో..





మల్లూరు కట్టమైసమ్మ వద్ద..



వాజేడు: గుమ్మడిదొడ్డిలో..

జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో, ఇళ్లల్లో భక్తులు గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వాడవాడల మండపాలకు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. పలు చోట్ల అన్నదానాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



వాజేడు: జగన్నాథపురంలో గణపతికి పూజలు చేస్తున్న భక్తులు



కమలాపురంలో గణపయ్యకు పూజలు చేస్తున్న దంపతులు



ఏటూరునాగారం: లడ్డును బహూకరిస్తున్న భక్తులు



ఏటూరునాగారంలో..



మంగపేటలో..



గంపోనిగూడెంలో వినాయకుడి పూజలో పాల్గొన్న భక్తులు



బోరునర్సాపురంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు



వెంకటాపురం(కె): పూజ చేస్తున్న భక్తులు

సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకోవాలి

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రవిచందర్

ములుగు రూరల్: బంజారుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో తీజ్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తీజ్ బంజారులకు ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. లంబాడీ మహిళలు, యువతులు తొమ్మిది రోజుల పాటు నిష్ఠతో తీజ్ వేడుకల్లో పాల్గొని చివరి రోజు నిమ్జనం చేస్తారని అన్నారు. అంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, మేరామ యాడి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. తీజ్ ముగింపు వేడకల్లో భాగంగా తీజ్ బుట్టలను యువతులకు అందించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద గోవింద్‌నాయక్, తీజ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుగులోత్ కిషన్, అంగోత్ వినాయక్, కోశాధికారి పాద్య రవి, దేవ్‌సింగ్, తిరుపతి, అజ్మీర సమ్మలు, బానోత్ దేవ్‌సింగ్, భూక్య సోమనాయక్, మోహన్‌లాల్, కుమార్ పాడియా, తిరుపతి, రమేష్, రాజు, భరత్, యువతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవిచందర్

జిల్లా వాహనాలకు ఫాస్టాగ్ మినహాయింపు

- సీపీఎం జిల్లా వర్గ సభ్యుడు దావూద్

ఏటూరునాగారం: ఏటూరునాగారం, పస్రా ప్రాంతాల్లో అటవీశాఖ ఏర్పాటు చేసిన ఫాస్టాగ్ రుసుం చెల్లింపులో జిల్లా వాహనాలకు మినహాయింపు ఇస్తున్నట్లు జిల్లా అధికారులు తెలిపినట్లు సీపీఎం జిల్లా వర్గ సభ్యుడు దావూద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఎఫ్‌డీఓ రమేష్‌తోపాటు అటవీశాఖ అధికారులతో సీపీఎం బృందం నాయకులు చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ.. ఫాస్టాగ్ పేరుతో రుసుం వసూలు చేస్తున్న దాన్ని వ్యతిరేకిస్తూ ఏటూరునాగారం, పస్రాలో ఫారెస్ట్ చెక్ పోస్టుల వద్ద నెల రోజులుగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పోరాటాలు నిర్వహించామన్నారు. దీంతో అటవీశాఖ అధికారులు సీపీఎం నాయకులతో చర్చలు నిర్వహించి జిల్లాలోని అన్ని రకాల వాహనాలకు మినహాయింపు ఇస్తున్నట్లు హామీపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రైవేట్ వాహనాలకే కాకుండా టీఎస్ ఆర్టీసీ బస్సులకు కూడా మినహాయించాలని కోరామన్నారు. ఈ విషయాన్ని వాహనదారులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరెడ్డి సాంబశివ, తుమ్మల వెంకటరెడ్డి, పాదిళ్ల చిట్టిబాబు, సోమ మల్లారెడ్డి, గొంది రాజేష్ పాల్గొన్నారు.



అధికారుల వద్ద నుంచి హామీపత్రం తీసుకుంటున్న సీపీఎం నాయకులు

యూరియా అందించాలని ధర్నా

వెంకటాపురం(ఎం): మండలంలోని రైతాంగానికి యూరియాను అందించాలని కోరుతూ రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శానికొమ్ము రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. యూరియా కోసం రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు సకాలంలో యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న నాయకులను పక్కకు తొలగించి నిలిచిపోయిన రాకపోకలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు వేములపల్లి భిక్షపతి, ఆకుతోట చంద్రమౌళి, దాసరి రమేశ్, గరిగె రఘు, శ్రీనివాస్, భద్రయ్య, భిక్షపతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న రైతులు, నాయకులు

సంధ్యా సమయాన స్వర్ణకాంతులు



స్వర్ణకాంతులతో రామప్ప సరస్సు



సింధూరంగా మారిన రామప్ప సరస్సు

వెంకటాపురం(ఎం): మండలంలోని పాలంపేట పరిధిలో గల రామప్ప సరస్సు సంధ్యసమయాన స్వర్ణకాంతులతో విరాజిల్లింది. సాయంత్రం 6 గంటల పరిధిలో ఆకాశాన్ని మబ్బులు కమ్మేస్తుండగా నీరు, ఆకాశం ఒక్కటై స్వర్ణకాంతులతో వెలుగులు ఆకర్షణీయంగా కనిపించాయి. అనంతరం 6:30 గంటల ప్రాంతంలో స్వర్ణకాంతులు సింధూరంగా మారి స్థానికులను, పర్యాటకులను కనువిందు చేశాయి.

అవసరం లేని చోట నిర్మాణం



కొంగాల వాగుపై నిర్మించిన బ్రిడ్జి, చుట్టు ఉన్న వాగు నీరు



గాజుల ఒర్రెపై నిర్మించిన ఎత్తైన వంతెన, చుట్టు నీరు లేని దృశ్యం

- పిల్ల కాల్వపై ఎత్తైన, ఉగ్రవాగుపై చిన్న వంతెన
- అనాలోచిత నిర్ణయంతో నీట మునిగిన కొంగాలవాగు బ్రిడ్జి

వాజేడు : ఒకచోట అవసరమైన బ్రిడ్జిని మరో చోట నిర్మించారు. ఉధృతంగా ప్రవహించే కొంగాల వాగుపై ఎత్తైన వంతెన నిర్మిస్తే గోదావరి వరద ఎంత వచ్చినా ప్రయాణానికి ఇబ్బందులు ఉండేవి కావు. కానీ అలా కాకుండా గ్రామం నుంచి గాజుల ఒర్రె ద్వారా ప్రవహించే పిల్ల కాల్వపై కోట్లాది రూపాయలను ఖర్చు చేసి భారీ వంతెన నిర్మించారు. ఇది ఎవరి అనాలోచిత నిర్ణయమో తెలియదు కాని ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. మండల కేంద్రం సమీపంలో గ్రామానికి ఆనుకొని ప్రవహించే గాజుల ఒర్రెపై ఎత్తైన భారీ వంతెన, కర్రె గుట్టలపై నుంచి ఉధృతంగా ప్రవహించే కొంగాల వాగుపై మాత్రం చిన్న వంతెనను నిర్మించారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు కొంగాల వాగుపై నిర్మించిన బ్రిడ్జి నీటిలో మునిగిపోవడంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి.



గోదావరి వరదలో మునిగిన కొంగాలవాగు బ్రిడ్జి(ఫైల్)

పిల్ల కాల్వపై ఎత్తైన వంతెన

వాజేడులోని రామాలయం సమీపంలో గాజుల ఒర్రె పిల్ల కాల్వ ఉంది. ఇక్కడ చిన్న బ్రిడ్జి నిర్మాణం జరిపితే ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ కాల్వకు గ్రామంలోని వర్షం నీరు మాత్రమే ప్రవహిస్తుంది. కానీ ఇక్కడ హైలెవెల్ వంతెనను కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించారు. ఇది ఇక్కడ అవసరమా అనే అనుమానం ప్రతీ ఒక్కరిలో ఉంది. నిర్మాణ సమయంలో ఏ ఒక్కరూ కూడా మాట్లాడలేదు. వర్షం, గోదావరి వరద మూలంగా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగని చోట ఎత్తైన వంతెన నిర్మించడంపై ప్రతీ ఒక్కరు సందేహాలను వెలిబుచ్చుతున్నారు.

ఉగ్రవాగుపై చిన్న వంతెన

కర్రె గుట్టలపై నుంచి జాలువారి ఉధృతంగా ప్రవహించే కొంగాల వాగుపై చిన్న బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. భారీ వర్షం పడితే కొంగాల వాగు ద్వారా వరద నీరు ఉధృతంగా, ప్రమాదకరంగా ప్రవహిస్తుంది. ఇక్కడ ఎత్తైన బ్రిడ్జి నిర్మిస్తే వర్షం కురిసినా, గోదావరి వరద ఉప్పొంగినా ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్లాన్ సిద్ధం చేసే సమయంలో అధికారులు స్థానికుల నుంచి వివరాలను సేకరిస్తే బాగుండేదని మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఇటీవల వచ్చిన గోదావరి వరద మూలంగా కొంగాల వాగు పై నిర్మించిన బ్రిడ్జి వరదలో మునిగిపోవడంతో మండల కేంద్రం నుంచి గుమ్మడిదొడ్డి వైపున ఉన్న గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉధృతంగా ప్రవహించే వాగుపై చిన్న బ్రిడ్జిని నిర్మించి పిల్ల కాల్వపై ఎత్తైన బ్రిడ్జిని నిర్మించడం అనుకోకుండా జరిగిందా? లేక అనాలోచితంగా తీసుకున్న నిర్ణయమా? అనేది మండల ప్రజలకు అర్థం కావడం లేదు.

పశువుల పట్టివేత

ములుగు రూరల్: పశువులను అక్రమంగా వాహనంలో తరలిస్తుండగా బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో బండారుపల్లి క్రాస్ రోడ్డు వద్ద టీఎస్ 08 యూఏ 1896 నంబర్ గల వాహనంలో 19 పశువులను నిర్బంధించి తరలిస్తున్నారు. వాహనాన్ని పట్టుకొని పశువులను గోశాలకు తరలించారు. డ్రైవర్ షైక్ అలీపాషా, హెల్పర్లు సాధిక్, మల్యాల మధు, పశువుల యజమాని ఎండీ మోసిన్, డీసీఎం యజమాని ఎండీ హనీఫ్‌పై కేసు నమో దు చేసి వాహనం సీజ్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

ఆదివాసీ చట్టాలను అమలు చేయాలి

వెంకటాపురం(కె): ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని గురువారం తహసీల్దార్ వేణుగోపాల్‌కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీశ్ మాట్లాడుతూ.. ఆదివాసీ చట్టాలు అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఆదివాసీల సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వటానికి ఇబ్బంది పెట్టే అధికారులు గిరిజనేతరులకు పట్టాలు ఇస్తున్నారని ఆరోపించారు. భూ భారతి చట్టంతో సర్వేర్ల మాయ జాలంతో గిరిజనేతరులకు అక్రమ పట్టాలు వస్తున్నాయని వాపోయారు. అధికారులు అక్రమ పట్టాలపై విచారణ చేసి చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటి రాంబాబు, శంకర్, రాజ్ కుమార్, నాగరాజు, అర్జున్, మనోజ్ తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిప్రతం ఇస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వెంకటాపురం(ఎం): సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ కలెక్టర్ కార్యాలయాల ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ పోలు రాజు, జిల్లా కన్వీనర్ సంపత్‌రావు పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పాత పెన్షన్ సాధనసభ వాల్‌పోస్టర్‌ను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాత పెన్షన్ విధానాన్ని సాధించే వరకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమానికి అన్ని వర్గాల ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాకూబ్‌రెడ్డి, కోకిల శ్రీరంగం, ఆదిరెడ్డి, సర్వర్ అహ్మద్, రాజునాయక్, మల్లయ్య, చైతన్య, రమేష్, సునీత, లక్ష్మీనారాయణ, ఉదయ్‌కుమార్‌రెడ్డి, ప్రదీప్, పిట్టల రవి, శ్రీవాణి, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.